క్లుప్తంగా

అంధత్వ నివారణే లయన్స్ క్లబ్ లక్ష్యం



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు చంద్రశేఖర్

కడ్తాల్: అంధత్వ నివారణ సంస్థ జిల్లా అధికారి కృష్ణ ఆదేశానుసారం ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు, రాంరెడ్డి లయన్స్ హస్పీటల్ ఏనుగొండ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. శిబిరాన్ని డాక్టర్ నాగరాజు ప్రారంభించారు. నేత్ర వైద్యుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో 95 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించి.. కంటి సమస్యలున్న 35 మందిని గుర్తించి వారిని కంటి ఆపరేషన్ నిమిత్తం మహబూబ్‌నగర్‌లోని ఏనుగొండ రాంరెడ్డి లయన్స్ ఆస్పత్రికి తరలించినట్లు క్లబ్ పీఆర్‌ఓ పాషా తెలిపారు. క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జిల్లా చైర్మన్ యాదయ్య, కోశాధికారి కొండల్‌రెడ్డి, మాజీ రీజియన్ చైర్మన్ చంద్రశేఖర్, సభ్యులు వెంకటయ్య పాపా తదితరులు ఉన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ స్వప్న

హయత్‌నగర్: ఎన్ని అడ్డంకులు ఎదురైనా మున్సిపాలిటీని అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని పెద్దఅంబర్‌పేట్ మున్సిపల్ చైర్‌పర్సన్ చెవుల స్వప్న చిరంజీవి అన్నారు. బుధవారం 3వ వార్డు(కళానగర్)లో రూ.5 లక్షల నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. కళానగర్ అభివృద్ధిలో వెనుబడి ఉందని.. అధికంగా నిధులు కేటాయించి ఇక్కడి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మణెమ్మ, కోఆప్షన్ సభ్యుడు శంకరయ్యగౌడ్, మాజీ సర్పంచ్ జైపాల్‌రెడ్డి, నాయకులు విజయశేఖర్‌రెడ్డి, చిరంజీవి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

రాంపూర్‌లో శ్మశానవాటిక ఆక్రమణ

చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు వినతి



వినతిపత్రం అందజేస్తున్న గౌడసంఘం నాయకులు

తలకొండపల్లి: శ్మశానవాటిక ఆక్రమణకు గురికాకుండా చూడాలని గౌడ కులస్తులు బుధవారం తహసీల్దార్ కృష్ణకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మండల పరిధిలోని రాంపూర్‌లో గౌడ కులస్తులకు చెందిన శ్మశానవాటిక ఆక్రమణకు గురైందన్నారు. ఆక్రమించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరంగా శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో గౌడసంఘం మండల అధ్యక్షుడు కుమార్‌గౌడ్, గౌడసంఘం నియోజకవర్గ కన్వీనర్ అశోక్‌గౌడ్, కృష్ణగౌడ్, భాస్కర్‌గౌడ్, శ్రీనివాసులుగౌడ్, చందుగౌడ్, శేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి నిధులివ్వండి: జెడ్పీటీసీ



బోరు వేయిస్తున్న జెడ్పీటీసీ నిత్య

మంచాల: గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం మరిన్ని నిధులు మంజూరు చేయాలని మంచాల జెడ్పీటీసీ సభ్యురాలు మర్రి నిత్య డిమాండ్ చేశారు. బుధవారం మంచాల మండలంలోని ఆస్మత్‌పూర్ గ్రామంలో శ్మశానవాటిక వద్ద జిల్లా పరిషత్ నిధులు రూ.2.5 లక్షలతో బోరు వేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లా పరిషత్ నిధులతో గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నామని తెలిపారు. ఎంపీ కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో మరిన్ని నిధులు తీసుకొనివచ్చి మండల అభివృద్ధికి పాటుపడుతామని తెలిపారు. అదే విధంగా తాళ్లపల్లిగూడ గ్రామంలో పాఠశాల భవన మరమ్మతుల నిమిత్తం జిల్లా పరిషత్ నిధుల నుంచి రూ.4లక్షలు ప్రొసీడింగ్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హరిప్రసాద్, ఎంపీటీసీ సభ్యుడు చంద్రశేఖర్‌రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నిరసన గళం

- సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం చేస్తాం
- ఎంపీడీఓ కార్యాలయాల ఎదుట ఐకేపీ వీఓఏల ధర్నా
- మద్దతు తెలిపిన పలు పార్టీలు, సంఘాలు



తలకొండపల్లి: వీఓఏల సమ్మెలో మాట్లాడుతున్న రవికుమార్



కడ్తాల్: వీఓఏల సమ్మెకు మద్దతు తెలుపుతున్న శ్రీనివాస్‌రెడ్డి

తలకొండపల్లి: వీఓఏలకు నెలకు కనీస వేతనం రూ.26,000 అందించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ సమస్యల పరిష్కరించాలంటూ వీఓఏలు, సీఐటీయూ నాయకులతో కలిసి బుధవారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సమ్మె నిర్వహించారు. మండలాధ్యక్షుడు బాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అర్హులైన వీఓఏలను సీసీలుగా గుర్తించాలని, ఆన్‌లైన్ పనిభారాన్ని తగ్గించాలని, రూ.10 లక్షల ఆరోగ్యబీమా సౌకర్యం కల్పించాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కురుమయ్య, కార్యదర్శి శశికళ, ఉపాధ్యక్షుడు అరుణ, నర్సింహ, కోశాధికారి కల్పన, కృష్ణారెడ్డి, రాణి, మానస, యాదమ్మ, స్వప్న, శివలీల, మాధవి, అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్లు నెరవేర్చండి..

కడ్తాల్: వీఓఏల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని జిల్లా ఎంపీటీసీల సంఘం గౌరవ అధ్యక్షుడు, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో వీఓఏలు చేపట్టిన సమ్మెకు బుధవారం శ్రీనివాస్‌రెడ్డితో పాటు, కాంగ్రెస్ నాయకులు సంఘీభావం తెలిపారు. వీఓఏల సమస్యలు పరిష్కరించేవరకు కాంగ్రెస్ పార్టీ వారికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఓఏల సంఘం మండల అధ్యక్షుడు జానకీరాములు, కార్యదర్శి వనిత, కోశాధికారి జంగయ్య, సభ్యులు కవిత, అనసూయ, సుధారాణి, శోభ, సునీత, అరుణ, కృష్ణవేణి, విజయ్, సుమన్, శ్రీలత, తానేశ్, శత్రు, జంగయ్య, యాదయ్య తదితరులు ఉన్నారు.

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా..

ఐకేపీ వీఓఏల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో వీఓఏలు చేపట్టిన సమ్మెకు జెడ్పీటీసీ సంఘీభావం తెలిపారు. వీఓఏల సమస్యలను జిల్లా పరిషత్ సమావేశంలో లేవనెత్తతానని.. అదేవిధంగా ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం వీఓఏలు తమ డిమాండ్లకు సంబంధించిన వినతిపత్రాన్ని జెడ్పీటీసీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లచ్చిరామ్‌నాయక్, వీఓఏలు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించండి

ఎమ్మెల్యేకు బండరావిరాల పాలకవర్గం సభ్యుల వినతి



వినతిపత్రం అందజేస్తున్న సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు

అబ్దుల్లాపూర్‌మెట్: మండల పరిధిలోని బండరావిరాల గ్రామంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరుతూ గ్రామ సర్పంచ్ కవాడి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో పాలకవర్గం బుధవారం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. సర్వేనంబర్ 268లోని మైనింగ్ జోన్‌లో భూ నిర్వాసితులకు నష్టపరిహారం, 293లో నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల సముదాయాలు గ్రామస్తులకు కేటాయించాలని ఎమ్మెల్యేను కోరగా అందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. దీంతోపాటు గ్రామంలోని వైకుంఠదామంలో రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు రూ.45లక్షల నిధులు మినరల్ ఫండ్స్ కేటాయించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దంతూరి అనిత, ఉపసర్పంచ్ స్వామి, వార్డుసభ్యులు.. పద్మ, శంకర్‌రెడ్డి, కృష్ణవేణి, అరుణ్‌కుమార్‌గౌడ్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

రేపు గోదాం నిర్మాణ పనులకు శంకుస్థాపన

పీఏసీఎస్ చైర్మన్ కేశవరెడ్డి



తలకొండపల్లి: మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం 12గంటలకు పీఏసీఎస్ గోదాం నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు పీఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సింగిల్‌విండో కార్యాలయంలో ఆయన మాట్లాడారు. రూ.76 లక్షల నాబార్డ్ నిధులతో 1000 మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ సామర్థ్యం గల సింగిల్‌విండో గోదాంను నిర్మించనున్నట్లు చెప్పారు. అనంతరం వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని పడకల్‌లో ఉదయం 11 గంటలకు పొద్దుతిరుగుడు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకు ఎంపీ రాములు, జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, సహకార సంఘం మహబూబ్‌నగర్ జిల్లా చైర్మన్ వెంకటయ్య, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ్‌రెడ్డి, జెడ్పీటీసీ వెంకటేశ్, ఎంపీపీ నిర్మల ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని చెప్పారు. గోదాం ఏర్పాటుతో రైతుల ఇబ్బందులు తీరుతాయన్నారు. ఉమ్మడి మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సింగిల్‌విండో డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు సకాలంలో హాజరై విజయవంతం చేయగలరని ఆయన కోరారు.

‘ఉపాధి’ని సద్వినియోగం చేసుకోవాలి

ఎంపీపీ కృపేశ్



ఇబ్రహీంపట్నం రూరల్: ఉపాధి పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ కృపేశ్

ఇబ్రహీంపట్నం రూరల్: ఉపాధి హామీ పనులను ప్రతి కూలీ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కృపేశ్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పోచారం గ్రామంలో ఉపాధి హామీ పనులను ఆయన ప్రారంభించారు . ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. వేసవిలో ప్రతి గ్రామంలో కూలీలకు ఉపాధి పని కల్పించాలన్నారు. అధికారులు కూలీలకు సకాలంలో డబ్బులు చెల్లించాలన్నారు. పనిచేసిన వారం రోజుల్లో ఖాతాల్లో నగదు జమ అయ్యే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయిలో పర్యటించి కూలీలకు వసతులు కల్పించాలని ఆదేశించారు.

జాగ్రత్తలు తీసుకోవాలి..

కడ్తాల్: ఉపాధిహామీ పథకం కింద చేపడుతున్న పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని మాడ్గుల్ ఎంపీడీఓ రాఘవులు సూచించారు. మండల కేంద్రంలో జరుగుతున్న ఉపాధి పనులను బుధవారం ఆయన పరిశీలించారు. ఉపాధికూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పని ప్రదేశంలో తగిన వసతులు కల్పించాలని ఈజీఎస్ సిబ్బందికి సూచించారు. అనంతరం ఎంపీడీఓ రాఘవులు మండల పరిధిలోని అందుగులలో పర్యటించి అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. గ్రామంలో చేపట్టాల్సిన వివిధ పనులపై గ్రామ పంచాయతీ అధికారులకు పలు సూచనలు చేశారు. సర్పంచ్ విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

గొర్లకాపరుల సంక్షేమానికి కృషి

రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మీనర్సింహారెడ్డి

కడ్తాల్: గొర్లకాపరుల సంక్షేమానికి ప్రభుత్వం కృషిచేస్తుందని రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, ఆ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు క్యామ చంద్రశేఖర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంపై గొర్లకాపరుల సంఘం సభ్యులకు అవగాహన సమావేశం నిర్వహించారు. కడ్తాల్ గ్రామ పంచాయతీ పరిధిలో రెండో విడతలో 149 యూనిట్లు మంజూరైనట్లు.. యూనిట్ ధర రూ.1.75 లక్షలు కాగా లబ్ధిదారుడుతన అకౌంట్ నుంచి రూ.43,750 చెల్లించాలని, ప్రభుత్వం రూ.1,31,250 సబ్సిడీపై అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, ఉప సర్పంచ్ రామకృష్ణ, సంఘం ఉపాధ్యక్షుడు గొరటి యాదయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లాయక్‌అలీ, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్, వార్డుసభ్యులు, మల్లయ్య, నరేందర్‌రెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు.

23న ప్రజాప్రతినిధులకు సన్మానం

గౌతమ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కృష్ణ



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న కసిరెడ్డి, నాయకులు

కడ్తాల్: గౌతమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 23న ఆమనగల్లు పట్టణంలోని శ్రీలక్ష్మీ గార్డెన్‌లో నిర్వహించనున్న జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ సదస్సు వాల్‌పోస్టర్‌ను బుధవారం ఎంపీ రాములు, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, గౌతమ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొప్పు కృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొప్పు కృష్ణ మాట్లాడుతూ.. జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా గౌతమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆమనగల్లు, కడ్తాల్, మాడ్గుల్, తలకొండపల్లి మండలాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అదే విధంగా 73వ రాజ్యాంగ సవరణ చట్టం-1992, పంచాయతీ వ్యవస్థపై సదస్సు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, నాయకులు ఉన్నారు.

హామీల అమలులో బీఆర్‌ఎస్ విఫలం

మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



చర్లపటేల్‌గూడలో పర్యటిస్తున్న మల్‌రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేదలకు అన్నివిధాలుగా అండగా నిలబడుతుందని మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మండలం చర్లపటేల్‌గూడ గ్రామంలో మంగళవారం రాత్రి హత్‌సేహత్ జోడో యాత్రను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను విస్మరించిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే పేదల ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు, ఉచిత వైద్యం, ప్రతి కుటుంబానికి రూ.500కే గ్యాస్‌సిలిండర్, నిరుద్యోగ భృతి, ప్రతి విద్యార్థికి ఫీజు రియంబర్స్‌మెంట్, పావలా వడ్డీకే డ్వాక్రా సంఘాలకు రుణాలు, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, పెన్షన్లు అందిస్తామన్నారు. ప్రజలను వంచిస్తున్న బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలను ఎన్నికల్లో తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మహిపాల్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూధన్‌రెడ్డి, ఈసీ శేఖర్‌గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్‌రెడ్డి, మంగమ్మ, హనుమంతురెడ్డి, రవీందర్‌రెడ్డి, ఎంపీటీసీ అంజనేయులు, ఉపసర్పంచ్ నరేందర్ పాల్గొన్నారు.

యాచారంలో డంపింగ్‌యార్డు రానివ్వను

ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం రూరల్: యాచారం మండలంలో డంపింగ్‌యార్డు రానివ్వనని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరం నుంచి సేకరించిన చెత్తకు సంబంధించి యాచారంలో డంపింగ్‌యార్డు ఏర్పాటు చేస్తామని ప్రతిపక్ష నేతలు ప్రచారం చేస్తున్నమాటలు అవాస్తవమన్నారు. యాచారం మండలానికి ఎట్టి పరిస్థితుల్లో డంపింగ్‌యార్డు రానివ్వనని హామీ ఇచ్చారు. ఓంకారేశ్వర ఆలయ భూములు ఫార్మాకు ఇస్తున్నారనే విషయంపై ప్రభుత్వం స్పష్టంగా ఉందన్నారు. రైతుల నుంచి ఆ భూములు తీసుకునేది లేదన్నారు. అవసరమైతే ఆ భూముల్లో ఐటీ కంపెనీలు ఏర్పాటు చేసి ప్రజలకు ఉపాధి కల్పిస్తామని తెలిపారు. ఫార్మాసిటీ ఏర్పాటుతో బఫర్ పంచాయతీ కొత్తగా వస్తుందని దానితో ప్రజలకు ఇబ్బంది లేదన్నారు.

ఆరోపణలను ఖండిస్తున్నాం

బీఆర్‌ఎస్ కౌన్సిలర్ల ప్రెస్‌మీట్

అబ్దుల్లాపూర్‌మెట్: పెద్దఅంబర్‌పేట పురపాలక సంఘం చైర్‌పర్సన్ చెవుల స్వప్న పురపాలక సంఘం పరిధిలో చేస్తున్న అవినీతి, అక్రమ వసూళ్లను తామంతా అడ్డుకుంటున్నందుకే తమపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని పెద్దఅంబర్‌పేట పట్టణ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు, కౌన్సిలర్ సిద్దంకి కృష్ణారెడ్డి, వడ్డేపల్లి విద్యావతి, చెవుల హరిశంకర్, పాశం అర్చన, కోటేశ్వర్‌రావు, పరుశరాం, రోహిణీరెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ భూముల విషయంలో మంగళవారం చైర్‌పర్సన్ స్వప్న చేసిన వ్యాఖ్యలను వారు ఖండించారు. బుధవారం వారు మాట్లాడారు. ప్రభుత్వ భూములను కబ్జా చేయాల్సిన అవసరం తమకు లేదని అన్నారు. పురపాలక సంఘం పరిధిలో చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్, కమిషనర్ కలిసి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సహకార సంఘం డైరెక్టర్ మహేందర్‌రెడ్డి, నాయకులు విజయేందర్‌రెడ్డి, దామోదర్, నాగార్జున్ పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణానికి చేయూత

తలకొండపల్లి: నిరుపేదల ఇంటి నిర్మాణాలకు ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ చేయూతనందిస్తున్నాడు. మండల పరిధిలోని చంద్రధనకు చెందిన రాములమ్మ ఇంటి నిర్మాణానికి బుధవారం ట్రస్టు సభ్యులచే ఇసుక, స్టీల్, ఇటుక, సిమెంట్ తదితర మెటీరియల్‌ను అందజేశారు. పేదలకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్‌లు సుధాకర్, మోహన్‌రెడ్డి, అశోక్, క్రిష్ణ, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కంటివెలుగు శిబిరాలు

అబ్దుల్లాపూర్‌మెట్: మండలంలోని మజీద్‌పూర్ గ్రామంలో బుధవారం కంటివెలుగు శిబిరాన్ని గ్రామ సర్పంచ్ సుధాకర్‌రెడ్డి ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు ఉపసర్పంచ్ బాలకిషన్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి జమీల్, వార్డుసభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శం..

కడ్తాల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శమని ఆమనగల్లు జెడ్పీటీసీ సభ్యురాలు అనురాధ అన్నారు. బుధవారం ఆమనగల్లు మండల పరిధిలోని రాంనుంతల గ్రామ పంచాయతీ కార్యాలయంలో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ సోనాశ్రీనునాయక్, ఎంపీటీసీ సరితా పంతునాయక్‌తో కలిసి జెడ్పీటీసీ పరిశీలించారు. నాయకులు.. తిరుపతి రెడ్డి, మంగ్యానాయక్, సోమ్లానాయక్, శ్రీనునాయక్, రూప్‌సింగ్, మల్యా, హేమ్లా, పుల్యానాయక్, వినోద్, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

చీపునుంతల్లో..

తలకొండపల్లి: ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని సర్పంచ్ బండి రఘుపతి అన్నారు. బుధవారం మండల పరిధిలోని చీపునుంతల్లో కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్ష్మీదేవి, వార్డు సభ్యులు మల్లేశ్, బాలకుమార్, శేఖర్, శ్రీశైలం, పెంటయ్య, పీహెచ్‌సీ రామచంద్రయ్య, నర్సింహ, కార్యదర్శి యాదగిరి, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్య శిబిరానికి స్పందన

కడ్తాల్: ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలని స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నవేద హెర్బల్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆయుర్వేద వైద్య బృందంచే ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచ్ ప్రారంభించారు. వైద్య శిబిరంలో రోగులను పరీక్షించి అప్పటికప్పుడే రిపోర్టులను అందజేశారు. అవసరమైనవారికి మందులు పంపిణీ చేశారు. శాయిరెడ్డి, సత్యం, యాదయ్య, రాంచంద్రనాయక్, వెంకటయ్యగౌడ్, శేఖర్‌రెడ్డి, ఆయుర్వేద వైద్యులు కల్యాణి, శిరీష, మాధవీలత, అజయ్, లీలా, నవీన్ తదితరులు ఉన్నారు.

జాతీయ స్థాయిలో 3వ ర్యాంక్



గురునానక్ కళాశాల ఇంజనీరింగ్ విద్యార్థులు తయారుచేసిన ఎలక్ట్రిక్ వాహనం

విద్యార్థులను అభినందించిన గురునానక్ కళాశాల యాజమాన్యం

ఇబ్రహీంపట్నం: ఐఎస్ఎస్ఈఈ న్యూఢిల్లీ మోటార్ స్పోర్ట్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 10వ జీకేడీసీ ఎలక్ట్రిక్ విభాగంలో గోకాట్ డిజైన్ చాలెంజ్ కాంపిటేషన్‌లో గురునానాక్ ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ విద్యార్థులు జాతీయ స్థాయిలో 3వ ర్యాంక్‌ను సాధించారు. ఈ సందర్భంగా ఆయా విద్యార్థులకు బుధవారం కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని ఆవిష్కరణలు చేపట్టి కళాశాలకు మంచి పేరు తీసుకురావలని ఆకాంక్షించారు.

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

ఇఫ్తార్ విందుల్లో బీఆర్‌ఎస్ నేతలు



కడ్తాల్: ఈద్గా అభివృద్ధికి విరాళం అందజేస్తున్న వైస్ ఎంపీపీ ఆనంద్

కడ్తాల్: ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకలని వైస్ ఎంపీపీ ఆనంద్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంబీఏ గార్డెన్‌లో ముస్లిం సోదరులకు వైస్ ఎంపీపీ ఆనంద్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ.. మైనార్టీల సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఈద్గా నిర్మాణ పనులకు వైస్ ఎంపీపీ ఆనంద్ వ్యక్తిగతంగా రూ.లక్ష విరాళం అందజేశారు. ఈ సందర్భంగా మజీద్ కమిటీ సభ్యులు ఆనంద్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, ఉపసర్పంచ్ రామకృష్ణ, మజీద్ కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ రవూఫ్, ఉపాధ్యక్షుడు జావీద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లాయక్‌అలీ, నాయకులు జహంగీర్‌అలీ, చంద్రశేఖర్, నరేందర్‌రెడ్డి, మహేశ్, అశోక్, సైదులు, మౌలానా జహీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ కిట్ల పంపిణీ..

కడ్తాల్: మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. బుధవారం ఆమనగల్లు మండల కేంద్రంలోని కల్యాణి గార్డెన్‌లో ప్రభుత్వ తరఫున ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంతో పాటు రంజాన్ కిట్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వంఅన్ని మతాల పండుగలను ప్రోత్సహిస్తోందన్నారు. అనంతరం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులకు స్వయంగా అన్నం వడ్డించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అనురాధ, మున్సిపల్ వైస్ చైర్మన్ దుర్గయ్య, సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్, ఎంపీటీసీ కుమార్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అర్జున్‌రావు, పత్యానాయక్, ఖాదర్ ఖాద్రీ, గౌస్, తహసీల్దార్ జ్యోతి పాల్గొన్నారు.

పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి..

ఇబ్రహీంపట్నం రూరల్: రంజాన్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని యాచారం సీఐ లింగయ్య తెలిపారు. నందివనపర్తి గ్రామంలో బీఎస్ రెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో బిలకంటి శేఖర్‌రెడ్డి బుధవారం ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి హాజరైన సీఐ లింగయ్య మాట్లాడుతూ.. హిందూ, ముస్లింలు కలిసి జరుపుకునే పండుగ రంజాన్ అన్నారు. పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపకోవాలని కోరారు. అశాంతి వాతావరణాన్ని సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉదయశ్రీ, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ జోగిరెడ్డి, మతపెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.